nipuna 05.
Every Wednesday Free Supplement
12 ఫిబ్రవరి 2025
పేజీలు 8

## లా పెరౌస్ ఎక్సర్‌సైజ్

ఇండోనేషియాలోని జకార్తాలో జనవరి 16 నుంచి 24 వరకు రెండు దశల్లో లా పెరౌస్ నాలుగో ఎడిషన్ మల్టీ–నేషనల్ ఎక్సర్‌సైజ్ నిర్వహించారు. దీనిలో దేశీయంగా రూపొందించిన గైడెడ్ మిసైల్ డెస్ట్రాయర్ INS ముంబై పాల్గొంది. దీనిలో రాయల్ ఆస్ట్రేలియన్ నేవీ, ఫ్రెంచ్ నేవీ, రాయల్ నేవీ, యునైటెడ్ స్టేట్స్ నేవీ, ఇండోనేషియా నేవీ, రాయల్ మలేషియన్ నేవీ, రిపబ్లిక్ ఆఫ్ సింగపూర్ నేవీ, రాయల్ కెనడియన్ నేవీ పాల్గొని తమ నావికా దళాల సామర్థ్యాలను పరీక్షించనున్నాయి. 2019లో జరిగిన లా పెరౌస్ మొదటి ఎడిషన్‌లో ఫ్రాన్స్, అమెరికా, జపాన్ ఆస్ట్రేలియా పాల్గొన్నాయి. భారతదేశం 2021 (రెండో ఎడిషన్) నుంచి పాల్గొంటుంది. ఈ విన్యాసాలు రెండేండ్లకు ఒకసారి జరుగుతాయి.

# శివ్‌నాడార్ యూనివర్సిటీ.. విద్యకు, భవిష్యత్తుకు మేటి

**శివ్‌నాడార్ HCL గ్రూప్ వ్యవస్థాపకులు. నాడార్ విద్య, స్కాలర్‌షిప్ కారణంగానే ఇంతటి విజయాన్ని సాధించానని భావిస్తుంటారు. అందుకే ఎందరికో మంచి విద్యను అందించాలని, సహాయపడాలని 1994లో శివ్‌నాడార్ ఫౌండేషన్‌ను ప్రారంభించారు. బాగా చదివి, ఉన్నతంగా ఎదగాలనే ఎందరికో ఉపయోగపడుతుంది ఈ ఫౌండేషన్. 2022లో శివ్‌నాడార్ యూనివర్సిటీ, ఢిల్లీ-NCR, భారత ప్రభుత్వం విద్యా మంత్రిత్వ శాఖ ద్వారా 'ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎమినెన్స్'గా గుర్తింపు పొందింది. ఇక్కడ అండర్‌గ్రాడ్యుయేట్ నుంచి డాక్టోరల్ వరకు ప్రత్యేకమైన డిగ్రీ ప్రోగ్రామ్‌లను అందించి ఆధునిక పరిశోధనను ప్రోత్సహిస్తూ, సమాజ మేలు కోసం పనిచేస్తున్నారు. ఈ మల్టీ డిసిప్లినరీ సంస్థ ప్రపంచంలో పరిశోధన ఆధారిత విశ్వవిద్యాలయాల్లో అగ్రగామిగా మారాలనే లక్ష్యంతో ముందుకు సాగుతుంది. శివ్‌నాడార్ యూనివర్సిటీ చెన్నైలో కూడా ఉంది. ఈ రెండింటి అడ్మిషన్ ప్రాసెస్లు వేర్వేరు. వీటిలో ఇంజినీరింగ్ ప్రవేశాల గురించి తెలుసుకుందాం.**




**డిపార్ట్‌మెంట్లు**

- కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్: B.Tech ప్రోగ్రామ్ AI & ML, డేటా సైన్స్, బిగ్ డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీలో స్పెషలైజేషన్‌లు అందిస్తుంది. ఈ ప్రోగ్రామ్ క్రిటికల్ థింకింగ్, వరల్డ్ వైడ్ పర్‌స్పెక్టివ్, పరిశోధన అవకాశాలు ఇస్తుంది.
- సివిల్ ఇంజినీరింగ్ విభాగం సస్టెయినబుల్ డెవలప్‌మెంట్, నీరు, పర్యావరణం, వాతావరణం, అర్బన్ నెట్‌వర్క్ సిస్టంపై దృష్టి సారిస్తుంది. కోర్ సబ్జెక్టులతో పాటు విద్యార్థులు సస్టెయినబిలిటీ, మెషిన్ లెర్నింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (IoT), రిమోట్ సెన్సింగ్ కోర్సులు చేసే అవకాశం ఉంది.
- మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులకు మూడు స్పెషలైజేషన్‌లు ఉన్నాయి. అవి కంప్యూటేషనల్ టెక్నిక్స్, ఎనర్జీ టెక్నాలజీ, రోబోటిక్స్ అండ్ ఆటోమేషన్.
- కెమికల్ ఇంజినీరింగ్ విభాగం బీటెక్ ఇన్ కెమికల్ ఇంజినీరింగ్, బీటెక్ ఇన్ కెమికల్ ఇంజినీరింగ్ విత్ స్పెషలైజేషన్ ఇన్ బయోకెమికల్ ఇంజినీరింగ్ పట్టాలు ఇస్తుంది.
- ఎలక్ట్రికల్ అండ్ కంప్యూటర్ ఇంజినీరింగ్ విభాగం ఎలక్ట్రికల్ మెషిన్స్, పవర్ సిస్టమ్స్, VLSI, AI/ML అప్లికేషన్స్, ఎంబెడెడ్ సిస్టమ్స్, IoT వంటి అనేక విషయాలను బోధిస్తుంది.

**అడ్మిషన్ ప్రాసెస్**

- ఇంజినీరింగ్‌లో అడ్మిషన్ తెచ్చుకోవాలంటే 5 మార్గాలున్నాయి.
- **రూట్ 1:** JEE మెయిన్స్ 2025 లేదా 2024– మంచి స్కోర్‌తో దరఖాస్తు చేసుకోవాలి. ఇంటర్వ్యూకి పిలిచే ఆస్కారం ఉంది.
- **రూట్ 2:** SNUSAT + APT– లాజికల్ రీజనింగ్ (20 ప్రశ్నలు, 45 నిమిషాలు), క్వాంటిటేటివ్ రీజనింగ్ (20 ప్రశ్నలు, 45 ని.), ఫిజిక్స్ (20 ప్రశ్నలు, 30 ని.), మ్యాథమెటిక్స్ (20 ప్రశ్నలు, 30 ని.)పై ఉంటుంది.
- **రూట్ 3:** College Board SAT– SAT స్కోర్‌తో దరఖాస్తు చేసుకోవచ్చు.
- **రూట్ 4:**ACT–ACT స్కోర్‌తో దరఖాస్తు చేసు కోవచ్చు.
- **రూట్ 5:** CUET 2025 + ఇంటర్వ్యూ
- అడ్మిషన్‌లు నేషనల్ పరీక్ష డేట్, సీట్లను బట్టి ఉంటాయి.
- మొదటి విడత అడ్మిషన్స్ మూడు ఫేజ్‌లలో నడుస్తుంది. మొదటి విడత మూడోఫేజ్ అప్లికేషన్ మార్చ్ 31కి ముగుస్తుంది. ఇది ఆన్‌లైన్ పరీక్ష దరఖాస్తు చేసుకున్న తర్వాత డేట్ బుక్ చేసుకోవాలి. ఏప్రిల్ 6 లోపు పరీక్ష పూర్తి చేయాలి. నచ్చిన బ్రాంచ్ కావాలంటే మొదటి రౌండ్‌లో దరఖాస్తు చేసుకుంటే మంచిది. మరో రౌండ్ అడ్మిషన్స్ ఖాళీలను బట్టి ఉంటుంది.
- దరఖాస్తు ఫీజు 2500. ఎలిజిబిలిటీ కోసం మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ అగ్రిగేట్ 65% లేదా ఎక్కువ ఉండాలి.

**ఫీజు వివరాలు**

- కాలేజీ ట్యూషన్ ఫీజు సంవత్సరానికి రూ. 4 లక్షలు – రూ. 5.5 లక్షలు.
- నివాస ఖర్చులు– రూ. 2.4 లక్షలు
- ఎడ్యుకేషన్ లోన్ కోసం యాక్సిస్ బ్యాంకు, ఫిన్‌సర్వ్, hdfc క్రెడిలా, icici, sbiలో లోన్ ఆఫీసర్‌ను కలవండి. గవర్నమెంట్ లోన్ కోసం https://www. vidyalakshmi.co.in/ Students/ చూడవచ్చు.

**స్కాలర్‌షిప్**

- మెరిట్ బేస్డ్ స్కాలర్‌షిలు అందుబాటులో ఉన్నాయి. 95% పైగా మార్కులతో ఇంటర్ ఉత్తీర్ణులైనవారికి 25% వరకు స్కాలర్‌షిప్ లభిస్తుంది. 98% పైగా మార్కులతో కాలేజీ టాప్ అయినవారికి 50% వరకు స్కాలర్‌షిప్ వచ్చే అవకాశం ఉంది.
- అలాగే స్పోర్ట్స్ స్కాలర్‌షిప్, తక్కువ ఆదాయం ఉన్న వర్గాల వారికి, అలాగే కాలేజీ బోర్డు ఇండియా తరపున కొందరికి వారి ఎలిజిబిలిటీకి తగ్గట్టు అవకాశాలుంటాయి.
- ఈ స్కాలర్‌షిప్ తర్వాత కూడా రావాలంటే కనీసం 6.5 cgpa తెచ్చుకోవాలి.

**కెరీర్ డెవలప్‌మెంట్**

- ఇంటర్నల్ వర్క్‌షాప్స్, మెంటరింగ్ ప్రోగ్రాంలు, స్కిల్ డెవలప్‌మెంట్ వంటి వాటితో నైపుణ్యంగల విద్యార్థులుగా తీర్చిదిద్దుతున్నారు.
- 190+ సంస్థలు, కోర్ ఇంజినీరింగ్, మ్యానుఫ్యాక్చరింగ్, బ్యాంకింగ్, FMCG వంటివి రిక్రూట్‌మెంట్ కోసం క్యాంపస్‌కు 2023–24లో వచ్చాయి.
- హయ్యెస్ట్ ప్యాకేజీ రూ. 50.79 లక్షలు, యావరేజ్ రూ. 9.8 లక్షలు.

**ఇంటర్నేషనల్ రిలేషన్స్**

- ఈ యూనివర్సిటీకి ఎన్నో ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్‌లతో పార్ట్‌నర్‌షిప్ ఉంది. ఉదాహరణకు అరిజోనా స్టేట్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ విస్కాన్సిన్ మాడిసన్ వంటివి.
- అమెరికా, స్పెయిన్, ఆస్ట్రేలియా, స్విట్జర్లాండ్, తైవాన్, మలేషియా తదితర దేశాల్లోని యూనివర్సిటీలతో మంచి అనుబంధాలు ఉన్నాయి.

**శివ్‌నాడార్ యూనివర్సిటీ, చెన్నై**

- దరఖాస్తు మొదటి రౌండ్ మార్చి 30, చివరి రౌండ్ మే నెలలో ఉంటుంది. పరీక్ష ఆన్‌లైన్‌లో నిర్వహిస్తారు.
- పరీక్షలో మ్యాథమెటిక్ (40%), ఫిజిక్స్ (30%) కెమిస్ట్రీ (30%) ప్రశ్నలు ఇస్తారు.
- దరఖాస్తు ఫీజు– రూ. 1500
- బీటెక్ ప్రోగ్రాంలు– ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, సైబర్ సెక్యూరిటీ.
- ట్యూషన్ ఫీజు– రూ. 3.5 లక్షలు
- హాస్టల్ ఫీజు ఎంచుకున్న రూమ్‌ను బట్టి రూ. 78,000 నుంచి రూ. 2.3 లక్షల వరకు ఉంటుంది. జీ మెయిన్స్ ద్వారా అడ్మిషన్ పొందడానికి కొన్ని సీట్లు ఉన్నాయి.

### అద్భుతమైన రీసెర్చ్ ఫెసిలిటీస్ ఉన్నాయి: విష్ణు సాయి

శివ్‌నాడార్ యూనివర్సిటీలో ఎలక్ట్రికల్ అండ్ కంప్యూటర్ సైన్స్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాను. తర్వాత ఫుల్‌స్టాక్ డెవలపర్‌గా DMi ఫైనాన్స్ సెక్టార్ కంపెనీలో పనిచేస్తున్నాను. కాలేజీలో ఎంతో అనుభవజ్ఞులైన టీచర్లు ఉన్నారు. వీరిలో చాలామంది పేరుగాంచిన IITల్లో చదివారు. అద్భుతమైన రీసెర్చ్ ఫెసిలిటీలు ఉన్నాయి. హాస్టల్, డైనింగ్ ఏరియా, మోడరన్ రూమ్స్, స్పోర్ట్స్, ఎక్స్‌ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్ ఉన్నాయి. మంచి రీసెర్చ్ ల్యాబ్‌లు ఉన్నాయి.

Sirisha Reddy
Director - Academics
Gyanville Academy
+91 7386660269
www.gyanville.in



## సీఐఎస్ఎఫ్‌లో కానిస్టేబుల్ కొలువులు

సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్‌లో కానిస్టేబుల్/డ్రైవర్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 1124
- **పోస్టులు:** కానిస్టేబుల్/డ్రైవర్, కానిస్టేబుల్ (డ్రైవర్ కమ్ ఆపరేటర్)
- **అర్హతలు:** పదోతరగతి లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణత. హెవీ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్, ఎల్ఎంవీ, మోటార్ సైకిల్ విత్ గేర్ ఉండాలి.
- లైసెన్స్ తీసుకున్న తర్వాత కనీసం మూడేండ్ల డ్రైవింగ్ అనుభవం ఉండాలి. పూర్తి వివరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు

**శారీరిక ప్రమాణాలు**

- జనరల్, ఈడబ్ల్యూఎస్, ఎస్సీ, ఓబీసీలు 167 సెం.మీ ఎత్తు ఉండాలి. ఎస్టీలైతే 160 సెం.మీ ఎత్తు ఉంటే సరిపోతుంది.
- ఛాతీ కనీసం 80 సెం.మీ ఉండాలి. గాలి పీల్చినప్పుడు కనీసం ఐదు సెం.మీ వ్యాకోచించాలి.

**ఎంపిక విధానం**



- **హైట్ బార్ టెస్ట్ (హెచ్‌బీటీ):** దీనిలో అర్హత సాధించిన వారిని ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ (పీఈటీ), పీఎస్‌టీకి పంపిస్తారు.

**పీఈటీ:** మూడు నిమిషాల 15 సెకన్లలో 800 మీటర్ల దూరం పరుగెత్తాలి.

- 11 అడుగులు లాంగ్ జంప్ (మూడు అవకాశాల్లో), హై జంప్ మూడు ఫీట్ల ఆరు ఇంచులు (మూడు అవకాశాల్లో) చేయాలి.
- పీఈటీలో అర్హత సాధించిన వారిని పీఎస్‌టీకి అనుమతిస్తారు. ఫిజికల్ స్టాండర్డ్ టెస్ట్ (పీఎస్‌టీ)లో అర్హత సాధించిన వారికి ట్రేడ్ టెస్ట్ నిర్వహిస్తారు.

**ట్రేడ్ టెస్ట్**

- లైట్ వెహికల్ 50 మార్కులు– అర్హత సాధించాలంటే 25 మార్కులు రావాలి.
- హెవీ వెహికల్ టెస్ట్ 50 మార్కులకు ఉంటుంది. దీనిలో 25 మార్కులు వస్తే అర్హత సాధించినట్లుగా పరిగణిస్తారు.
- మోటార్ మెకానిజం ప్రాక్టికల్, మైనర్ రిపేర్ సంబంధించిన టెస్ట్ 30 మార్కులకు ఉంటుంది. దీనిలో అర్హత సాధించాలంటే కనీసం 15 మార్కులు రావాలి.

**నోట్:** ట్రేడ్ టెస్ట్ అనేది కేవలం అర్హత పరీక్ష మాత్రమే. దీనిలో తప్పనిసరిగా అర్హత సాధించాలి. ఈ మార్కులకు తుది ఎంపికలో పరిగణనలోకి తీసుకోరు. దీనిలో అర్హత సాధించిన వారికి రాతపరీక్ష (ఓఎంఆర్/సీబీటీ)కు అనుమతిస్తారు.


**రాతపరీక్ష**

- ఇది ఓఎంఆర్/కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ విధానంలో నిర్వహిస్తారు.
- ఆబ్జెక్టివ్ విధానంలో పరీక్ష ఉంటుంది.
- పరీక్షలో జనరల్ నాలెడ్జ్/అవేర్‌నెస్, ఎలిమెంటరీ మ్యాథ్స్, అనలిటికల్ ఆప్టిట్యూడ్, ఎబిలిటీ టు అబ్జర్వ్ అండ్ డిస్టింగ్విష్, ఇంగ్లిష్/హిందీ బేసిక్ నాలెడ్జ్ నుంచి 20 చొప్పున మొత్తం 100 ప్రశ్నలు ఇస్తారు. 100 మార్కులకు పరీక్ష ఉంటుంది.
- పరీక్ష సమయం 120 నిమిషాలు.
- నెగెటివ్ మార్కింగ్ విధానం లేదు.

**నోట్:** పై అన్ని పరీక్షల్లో అర్హత సాధించినవారికి పోస్టుల సంఖ్యను బట్టి 1:2 నిష్పత్తిలో మెడికల్ టెస్ట్ నిర్వహిస్తారు.

- తర్వాత పోస్టుల సంఖ్య ఆధారంగా రిజర్వేషన్ల ప్రకారం తుది ఎంపిక చేస్తారు.

### ముఖ్యతేదీలు




**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
**చివరితేదీ:** మార్చి 4
**వెబ్‌సైట్:** https://cisfrectt.cisf.gov.in